జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 14, మార్చి, 2026 11 పేజీలు

## నేడు 'అంజన్న ఆశీర్వాద యాత్ర'



కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర

బండి సంజయ్ తో కలిసి పాదయాత్రలో పాల్గొననున్న కాషాయ శ్రేణులు

కరీంనగర్ బ్యూరో,మార్చి 13 (ప్రజాజ్యోతి) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టనున్న "అంజన్న ఆశీర్వాద యాత్ర" నేడు కరీంనగర్ నుండి కొండగట్టు వరకు జరగనుంది. అంజన్నకు మొక్కులు చెల్లించేందుకు ఆయన సుమారు 40 కిలోమీటర్ల పాదయాత్రను 8 గంటల్లో పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ మహాశక్తి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, అక్కడి నుంచే ఉదయం 7 గంటలకు పాదయాత్రను ప్రారంభించనున్నారు.





# సొంత పనులకు

## మున్సిపల్ వాహనాలు, కార్మికులు




చొప్పదండి, మార్చి 13 (ప్రజా జ్యోతి) : చొప్పదండి మున్సిపల్ వాహనాలను, కార్మికులను కొందరు స్వంత పనులకు వినియోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు సంబంధించిన పారిశుద్ధ పనులను, సమస్యలను పక్కనపెట్టి కొందరి సొంత ఇంటి పనుల కోసం మున్సిపల్ కు సంబంధించిన ట్రాక్టర్ ను, పారిశుద్ధ కార్మికులను ఉపయోగించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. పాత పాలకవర్గం లోని కొందరి సహకారంతో ఇదే విధంగా పారిశుద్ధ కార్మికులను స్వప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారన్నారు. నూతన పాలకవర్గం కొలువుదీరినప్పటికీ వాహనాలను, సిబ్బందిని స్వ ప్రయోజనాలకు ఉపయోగించడం ఆగటం లేదని వాపోయారు. ప్రజలందరూ పన్నులు కడుతున్నారని అందర్నీ సమానంగా చూడవలసిన బాధ్యత పాలకవర్గంపై ఉందని అన్నారు.

2లో



2లో

## సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బీర్ పూర్, మార్చి 13 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం లబ్ధిదారులకు సంక్షేమ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక రైతు ఐక్యవేదిక భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కళ్యాణ లక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిధిమరియు ఎన్ఆర్ఐ పాలసీకి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.



# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

- వదంతులు, అసత్య ప్రచారాలు నమ్మవద్దు
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సమావేశం
- హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 13 (ప్రజాజ్యోతి ) జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీని శు క్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిలిండర్ల పంపిణీ, స్టాక్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కమిటీ సభ్యులు, సిలిండర్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీ జిల్లా చైర్మన్ గా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా పౌరసరఫరాల అధికారి, సభ్యులుగా వివిధ శాఖల అధికారులు ఉంటారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సూచించిన ధరలకు మాత్రమే సిలిండర్లను విక్రయించాలని స్పష్టం చేశారు.

2లో




# చైన్ స్నాచింగ్ కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

### కారు,బంగారు గొలుసు,మొబైల్ ఫోన్లు స్వాధీనం

### కేసును ఛేదించిన పోలీసులను అభినందించిన సీపీ



కరీంనగర్ క్రైం,మార్చి 13,ప్రజాజ్యోతి: తిమ్మాపూర్ మండలంలో సంచలనం సృష్టించిన ఆర్ఎంపి వైద్యుడిపై దాడి చేసి చైన్ స్నాచింగ్ చేసిన కేసును పోలీసులు వేగంగా ఛేదించారు.ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి కారు, బంగారు గొలుసు,మొబైల్ ఫోన్లు,నగదును స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు, గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య (56) ఆర్ఎంపిగా పనిచేస్తున్నారు.

2లో

# నేడు 'అంజన్న ఆశీర్వాద యాత్ర'

మొదటి పేజీ తరువాయి

ఈ యాత్రలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఇటీవల ఎన్నికైన 108 మంది బీజేపీ సర్పంచులు, సుమారు 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ సహా పార్టీ ప్రజాప్రతినిధులు బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేయనున్నారు. ఇదే సమయంలో వేలాది మంది కాషాయ కర్తలు, భక్తమండళ్లు, స్వచ్ఛంద సంస్థలు, హనుమాన్ భక్తులు భారీ ఎత్తున ఈ యాత్రలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ పోలింగ్ బూత్ స్థాయి సభ్యుల నుండి రాష్ట్ర నాయకుల వరకు అందరూ పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. యాత్ర నేపథ్యంలో కరీంనగర్ నగరం అంతా కాషాయ మయమైందిగా మారింది. యాత్రకు స్వాగతం పలుకుతూ నగరంలో మరియు మార్గమధ్యంలోని ప్రాంతాల్లో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అలంకరణలు చేపట్టారు. ఎండాకాలం ప్రారంభమవడంతో రేపు కరీంనగర్‌లో 37 నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో పాదయాత్రలో పాల్గొనే వారికి అవసరమైన మంచినీళ్లు, మజ్జిగ, పులిహోర వంటి పానీయాలు, ఆహార పదార్థాలను దారి పొడవునా అందుబాటులో ఉంచేందుకు బీజేపీ శ్రేణులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, భక్తమండళ్ల నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం పాదయాత్రలో పాల్గొంటున్నారు. ఇదిలా ఉండగా, పాదయాత్ర సందర్భంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా క్రమశిక్షణతో యాత్రలో పాల్గొనాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా ఈ యాత్ర సాగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సొంత పనులకు మున్సిపల్ వాహనాలు, కార్మికులు

మొదటి పేజీ తరువాయి

అన్ని వార్డుల అభివృద్ధిపై దృష్టి పెట్టి,సిబ్బంది దుర్వినియోగాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ పాలకవర్గంలోని కొందరు అక్రమ వాడకాన్ని సమర్థిస్తున్నారని, వారి ఆదేశాలతోనే పారిశుద్ధ సిబ్బంది ప్రైవేట్ వ్యక్తులకు పని చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రజలు ఎన్నుకున్నది ప్రజా సమస్యలు తీర్చడానికి గాని ప్రైవేటు వ్యక్తుల, ప్రైవేటు అవసరాలకు కాదని పలువురు అంటున్నారు. పాలకవర్గంలోని కొందరి అండ తో గతంలో స్వప్రయోజనాలకు కార్మికులను వాడుకున్న ప్రైవేటు వ్యక్తులు అదే సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికార దుర్వినియోగానికి అడ్డుకట్ట పడాలని ప్రజలు కోరుతున్నారు. కొందరి వ్యక్తిగత పనులకు కార్మికులను, ప్రభుత్వ వాహనాలను వాడటాన్ని ఇప్పటికైనా నూతన పాలకవర్గం ఆపాలని కోరుతున్నారు. డ్రైనేజీ, పారిశుద్ధ పనులు, శానిటైజర్ పనులు చేపట్టడంలో శ్రద్ధ వహించాలని, చెత్తాచెదారాన్ని వెంట వెంట శుభ్రం చేయాలని కోరుతున్నారు. నిత్యం ప్రధాన రహదారి పైన వాహనాలు వెళుతున్న సమయంలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కాకపోవడంతో దుమ్ము, దూళితో వ్యాపారులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తీవ్రమైన దుమ్ముతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎటువంటి సమస్యలు మున్సిపాలిటీ సమస్యలు కోకొల్లలుగా ఉండగా మున్సిపాలిటీ సిబ్బందిని, వాహనాలను ప్రైవేటు వ్యక్తులకు ఉపయోగించడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ వాహనాలను వినియోగించడం ఆపాలని, పారిశుద్ధ సిబ్బందిని వ్యక్తిగత పనులకు ఉపయోగించుకోకుండా నూతన పాలకవర్గం చూడాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ విషయమై మున్సిపల్ చైర్ పర్సన్ వద్లూరి సరితా శ్రీనివాస్, కమిషనర్ మనోహర్ లను వివరణ కోరగా ఎవరి సొంత పనులకు ప్రభుత్వ వాహనాలు ఇవ్వలేదని, సిబ్బందిని పంపలేదని అన్నారు. ఒక వ్యక్తి తన బిల్డింగ్ లోని బాత్రూంను కూలగొట్టి బెడ్డెలను దారి ముందు పోశాడని, తన విజ్ఞప్తి మేరకు వాటిని తమ సిబ్బంది ట్రాక్టర్ లో తీసుకెళ్లారని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులకు, వ్యక్తిగత అవసరాలకు మున్సిపల్ సిబ్బంది కనుక పనిచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ హాస్టళ్లు, స్కూళ్లు, అనాథ శ్రమాలు, ఆస్పత్రులకు ఇబ్బంది లేకుండా సిలిండర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించవద్దని, బ్లాక్ దందా చేయవద్దని సూచించారు. సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాభాయ్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, అఫ్జల్ బేగం, సౌజన్య, రూపేష్, లక్ష్మీరాజం, రజిత, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే లక్ష్యమని, అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

నిందితులు జల్సాలకు అలవాటు పడి,అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజ్‌కు సంబంధించిన రూ.40 వేల రూపాయలు చెల్లించాల్సి రావడంతో డబ్బుల కోసం దొంగతనానికి పథకం రచించారు. ఒంటరిగా తిరిగే కొమురయ్యను లక్ష్యంగా ఎంచుకుని మార్చి 11న కరీంనగర్‌లో స్విఫ్ట్ డిజైర్ కారును అద్దెకు తీసుకుని మాటు వేశారు. అదే రోజు రాత్రి సుమారు 11.30 గంటలకు నేదునూర్ నుంచి మోటార్ సైకిల్‌పై వస్తున్న కొమురయ్యను నేదునూర్ శివారులోని మామిడి తోట వద్ద కారుతో అడ్డగించి,కళ్లలో కారం చల్లి భయపెట్టి మెడలో ఉన్న తులం బంగారు గొలుసు, రూ.1వెయ్యి నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ కరీంనగర్ రూరల్ విజయ కుమార్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్,సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు చైన్ స్నాచింగ్‌తో పాటు కోహెడ మండలంలో కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అరెస్టయిన వారిలో పెనుగొండ అబినైజర్ (19),పంబాల నాగరాజు (19) గుండ్లపల్లి గ్రామానికి చెందినవారు కాగా, గుజ్జేటి మధువర్ధన్ (19) పెద్దపల్లి జిల్లా బొట్లవనపర్తి,మాచర్ల రామ్ చరణ్ గౌడ్ (19) నుస్తులాపూర్‌కు చెందినవారు. మరో బాల నిందితుడు కూడా ఉన్నట్లు సీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు (టీఎస్08-ఈ ఎఫ్ 3389), ఒక తులం బంగారు గొలుసు (సుమారు రూ.1 లక్ష విలువ), నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.1వెయ్యి నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన ఏసీపీ విజయ కుమార్, సీఐ సదన్ కుమార్, ఎస్ఐ అన్వర్,కానిస్టేబుళ్లు రాఘవ,ఆకాష్,అనిల్ కుమార్‌లను పోలీసు కమిషనర్ అభినందించారు.

# ఘనంగా కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్






## 99 మంది కానిస్టేబుళ్లకు శిక్షణ పూర్తి

**కరీంనగర్ క్రైం,మార్చి 13,ప్రజాజ్యోతి :** కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో 99 మంది నూతన కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది నెలల శిక్షణను పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గౌరవ వందనం స్వీకరించి అభినందించారు. సివిల్ 25, ఆర్మ్డ్ రిజర్వ్ 13,తెలంగాణ స్పెషల్ పోలీస్ 55,ఇతర విభాగాలకు చెందిన 6 మంది సహా మొత్తం 99 మంది శిక్షణ పూర్తి చేయగా అందులో 27 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సీపీ జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికట్టాలని నూతన కానిస్టేబుళ్లకు సూచించారు. కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపాల్ ఎం. పిచ్చయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఉపాధ్యాయురాలు భోగ రజిత ఎంపిక

**భీమారం:మార్చి 13(ప్రజా జ్యోతి )** జగిత్యాల జిల్లా భీమారం మండలం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరావుపేటలో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భోగ రజిత జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఎంపికయ్యారు. విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల పాఠశాల వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పల్లి స్వప్నతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భోగ రజితను అభినందించారు.



# మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**ధర్మారం,మార్చి13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను శుక్రవారం మండల విద్యావనుల కేంద్రంలో నిర్వహించారు. ఈ పోటీలను ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.షీలా ప్రారంభించారు. ఈ ఎంపిక పోటీలలో మూడో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 4వ తరగతి ప్రవేశం కోసం మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో భాగంగా



బ్యాటరీ టెస్ట్ లు నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండలం ఎస్ జి ఎఫ్ ధర్మారం మండలం కార్యదర్శి టి.సౌజన్య,ఫిజికల్ డైరెక్టర్ ఎన్ .శ్రీనివాస్,డి. గౌతమ్, బి.కొమురయ్య, పీ.మమత, జే.సాయికుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ ప్రత్యేక శిక్షణ



**వీణవంక:మార్చ్ 13 ( ప్రజాజ్యోతి )** వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్‌లో 8వ మరియు 9వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్, టైం మేనేజ్‌మెంట్ మరియు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలనే అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మెయిజ్ బేగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ లైఫ్ కోఆర్డినేటర్ వీణవంక మండలం తాళ్లపెల్లి కుమారస్వామి (మాస్టర్ సోషల్ వర్క్, కాకతీయ యూనివర్సిటీ) కౌన్సిలర్ మరియు మోటివేషన్ స్పీకర్‌గా పాల్గొని విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ అందించారు. విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలు, ఆకర్షణలకు గురికాకుండా తమ ప్రతిభను గుర్తించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. సమాజంలో విద్య ప్రాధాన్యతను వివరిస్తూ, మాదకద్రవ్యాల ప్రమాదాలు, సైబర్ క్రైమ్‌లపై కూడా అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థి దశలో ఉన్న విలువైన సమయాన్ని సరైన విధంగా వినియోగించుకోవాలని, టైం మేనేజ్‌మెంట్‌ను పాటించాలని సూచించారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఎలా ధైర్యంగా ఎదుర్కోవాలో కూడా వివరించారు. మారుతున్న సమాజంలో భవిష్యత్తులో సైన్స్, టెక్నాలజీ, ఐటీ, వాణిజ్య మరియు సోషల్ సైన్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా అనేక అవకాశాలు ఏర్పడుతున్నాయని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తొట్ల రాకేష్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీబి ఛాంపియన్ యాక్టివిటీస్,డాటా క్వాలిటీ ఎనాలసిస్ కార్యక్రమం



**ధర్మారం మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలశీలో బొమ్మరెడ్డిపల్లి, కటికనవల్లి, ధర్మారం ఏఏఎంఎస్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నంది మేడారం ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత, డాక్టర్ అనుదీప్ ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్,టిబి అలర్ట్ఇండియా,ఇంపాక్ట్ఇండియా పెద్దపెల్లి, మిస్టర్ పురుషోత్తం సర్ స్టేట్ లీడ్,జిల్లా ఇంప్లిమెంటేషన్ లీడ్ డి.శ్రీనివాస్ నేతృత్వంలో టీబి ఛాంపియన్ చేసిన యాక్టివిటీస్ కి డాటా క్వాలిటీ ఎనాలసిస్ కార్యక్రమం నిర్వహించారు. ఆమ్ స్టాఫ్ కి, అలాగే టీబి చాంపియన్ కి, కొత్త యాక్టివిటీస్ గురించి తెలియజేశారు. అలాగే టిబి ముక్తి విలేజ్ గురించి 6 ఇండికేటర్ క్రైటీరియా ఏరియా గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వేముల వసంత,హెల్త్ సూపర్వైజర్ దేవి జయ,హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**గంభీరావుపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం బరిగేల గూడెం లో సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటి ఇట్టా తిరుగుతూ ఇంటి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు వారానికి ఒక్కసారైనా ఇంటి పరిసరాల తోపాటు నీటి తొట్టిలు శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వీర బధ్రయ్య, ఎంపీ ఓ సుధాకర్ , ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఏగదండి అర్జున్,ఈవో వినీల్ రెడ్డి , వైద్యసిబ్బంది ఏఎన్ఎంప్రమీల,ఆశా కార్యకర్త లత గ్రామస్తులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ముస్తాబాద్‌లో ఘన నివాళులు



**ముస్తాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి మొల్లమాంబ (కుమ్మర) జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ సాహిత్య సేవలను స్మరించుకుంటూ ఆమె తెలుగు సాహిత్యానికి అందించిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో శాలివాహన యువజన కమిటీ సభ్యులు, పట్టణ యువజన సంఘం సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివో భవనాలకు భూమి పూజా

**తంగళ్ళపల్లి మార్చి 13 (ప్రజా జ్యోతి)** మండేపల్లి గ్రామం లో మహిళా స్వశక్తి సమాఖ్య నూతన భవనాలకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లోని ప్రియదర్శిని,శ్రీ చైతన్య,ఉజ్వల మహిళా గ్రూప్ లకు ఒక్కొకటి 10 లక్షల రూపాయలతో మంజూరు కాగా నేడు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరెళ్ళ నరసింహ



గౌడ్,సర్పంచ్ సాగర్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా భూమి పూజా చేయడం జరిగింది. అనంతరం మహిళలందరూ ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హారికా రెడ్డి,జిల్లా యూత్ నాయకులు మునిగేల రాజు,గ్రామ ఉప సర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు,సిఏ లు,మహిళా సంఘాల సభ్యులు, అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు గ్రామంలో డ్రై డే కార్యక్రమం ప్రజలకు అవగాహన

**ముస్తాబాద్, మార్చి 13( ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలు, పాత టైర్లు, కుండీలు వంటి వాటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటే దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , ఏఎన్ఎం ప్రమీల , ఆశా వర్కర్లు శైలజ , కర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీ మొక్కల సంరక్షణ కార్యక్రమం



**ముస్తాబాద్, మార్చి 13( ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున గ్రామంలోని నర్సరీ వద్ద ఉన్న సుమారు 2000 మొక్కలకు సరిపడా నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే మొలకలు రాని చోట్ల మళ్లీ విత్తనాలు వేయడం జరిగింది. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , వార్డ్ మెంబర్ శరత్ , తుపాకుల శ్రీనివాస్ , పద్మ , సౌమ్య సురేష్ , యాదగిరి గౌడ్ , మారెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట డే కేర్ సెంటర్ లో వృద్ధులకు పండ్లు పంపిణీ

### జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డిపేట మార్చ్ 13 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలో కేంద్రంలో తెలంగాణ జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ వరద సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను స్థానిక ఎల్లారెడ్డిపేట డే కేర్ సెంటర్లో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వరద సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భగవంతు ని ఆశీస్సులతో ఎల్లవేళలా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని రాబోయే కాలంలో తెలంగాణలో కొత్త పార్టీ పెడుతుంటే సందర్భంగా కవితక్క గారికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ జాగృతి జిల్లా నాయకులు కదిర భాస్కర గౌడ్ ,బాయికాడ ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం సందర్శన



**ముస్తాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి ):** గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పరిశుభ్రతను మెరుగుపరచేందుకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రం పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, సీడీపీఓ ఉమారాణి , సూపర్వైజర్ , వార్డ్ మెంబర్లు యాదగిరి గౌడ్, శరత్ గౌడ్, అంగన్వాడి టీచర్, అలాగే శ్రీనివాస్ గౌడ్ మరియు నరసింహులు పాల్గొన్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎంఈఓ

**చొప్పదండి ,మార్చి 13 ( ప్రజా జ్యోతి):** స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ల కొరకు చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు) లో మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను మండల విద్యాధికారి పి. మోహన్ శనివారం ప్రారంభించారు. మండలం లోని ఎంపీపీఎస్( బాలురు) చొప్పదండి, ఎంపీపీఎస్ పెద్దకుర్మపల్లి, ఎంపీపీఎస్( గర్ల్స్)చొప్పదండి విద్యార్థులు ఈ ఎంపిక పోటీలో పాల్గొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ పొందితే రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాలో ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన వారికి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు తగిన క్రీడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను



జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కు పంపడం జరుగుతుందని మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కే. కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఆర్నకొండ ఫిజికల్ డైరెక్టర్ ఎం .చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఉమా,సునీత,రేవతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రామాయణ కవయిత్రి మొల్లమాంబ 596వ జయంతి వేడుకలు...

**వేములవాడ,మార్చి,13:ప్రజాజ్యోతి.** వాల్మీకి సంస్కృతం లో వ్రాసిన రామాయణం ను మొల్లమాంబ, 5రోజుల లో తెలుగు లోవ్రాసారు.ప్రముఖ రామాయణ కవయిత్రి అతుకూరి మొల్లమాంబ 596వ జయంతి వేడుకలను శుక్రవారం రోజున18వవార్డులో,శాలివాహనసంఘంఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు.
ఈకార్యక్రమంలో,మున్సిపల్,వైస్ ,చైర్మన్,నరాల.శేఖర్,ముఖ్యఅతిథి,గాపాల్గొని,మొల్లమాంబ,చిత్రపటానికిపూలమాలలువేసి,నివాళ ులర్పించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ.సామాన్యకుటుంబంలో,జన్మించి,తనసాహితీప్రతిభతోతెలుగు,సాహిత్యంలోచెరగనిముద్రవేసినమొల్లమాంబ,అందరికీస్ఫూర్తిదాయకమని,కొనియాడారు.శాలివాహన,సంఘము,అధ్యక్షులు,అన్నారం.అంజయ్య,శాలివాహన,జిల్లా,ప్రధానకార్యదర్శి,డాక్టర్,ఇల్లేందుల.వెంకన్న,కౌన్సిలర్లు,కొండ.రాజశేఖర్ ,అన్నారం.శ్రీనివాస్,శాలివాహన,కులస్తులు,పెద్దసంఖ్లోపాల్గొని,మొల్లమాంబనుస్మరించుకున్నారు.



## అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి



**చొప్పదండి ,మార్చి 13 ( ప్రజాజ్యోతి):** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఏడు గంటలకు కరీంనగర్ లోని శ్రీ శ్రీ మహాశక్తి ఆలయం నుండి పాదయాత్ర ద్వారా కొండగట్టుకు బయలుదేరుతారని,సాయంత్రం ఐదు గంటలకు కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు అప్పజెప్తారని తెలిపారు. ఆశీర్వాద యాత్రకు పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా కౌన్సిలర్



**చొప్పదండి, మార్చి 13 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీ మూడో వార్డుకు చెందిన పెద్ది లత గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబానికి కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్ అండగా నిలిచారు. కుటుంబ సభ్యులకు తాామున్నామని ధైర్యం చెప్పారు. మృతురాలి అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించగా దహన సంస్కారాలు పూర్తయ్యేవరకు ఆర్థిక భారం భరించారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలిపి, అండగా నిలిచిన కౌన్సిలర్ ను స్థానికులు అభినందించారు.

## మూడవ రోజు చేరిన రిలే నిరాహార దీక్షలు



**ఎల్లారెడ్డిపేట మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మించినందున దాని ద్వారా దీర్ఘకాల వ్యాధికి వస్తాయని ప్రమాదం ఉందని తీసేయాలంటూ ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు. ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో గత మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు గ్రామంలో నిర్వహిస్తున్న అయినా ప్రభుత్వం స్పందిస్తే లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ కుల సంఘాల చెందిన కుల సభ్యుల రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు .సర్పంచి నాగేల్ల వెంకటరెడ్డి ఉప సర్పంచ్ కర్ర అనిల్ సురేష్, పావని, రమేష్ సీనియర్ నాయకులు సింగరవెల్లి కృష్ణ హరి, పిల్లికిషన్, పుణ్యానాయక్ చూడవేని రాజయ్య ,సంతోష్ గ్రామంలోని మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ పేకాట స్థావరంపై మెరుపు దాడి



**ఎల్లారెడ్డిపేట మార్చ్13 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి ఊరి శివారు లో జూదం ఆడుతున్నారని సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు ఎస్సై తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేయగా నలుగురు వ్యక్తులు జూదమాడుతూ నలుగురు కనిపించగా వారు పట్టుకుని వద్దనుండి 4 మొబైల్ ఫోన్స్ ,రెండు మోటార్ సైకిల్ ,ప్లేయింగ్ కార్డ్స్ మరియు నగతు 8,100 లను సీజ్ చేసిన పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేకం కార్యకలాపాలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి



**కోనరావుపేట,మార్చి. 13(ప్రజా జ్యోతి )**కోనరావుపేట మండల కేంద్రంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం సభ్యులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళ అని, భావితరాలకు స్ఫూర్తినిచ్చే మహనీయురాలని పేర్కొన్నారు. తెలుగు భాషలో మొట్టమొదటి మహిళా కవయిత్రిగా రామాయణాన్ని రచించి ప్రత్యేక గుర్తింపు పొందిన మొల్లమాంబ సాహిత్య సేవలను కొనియాడారు. అలాగే ఆమె జీవిత విశేషాలను వివరించి, ఆమె ఆదర్శాలను యువత అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు వంగపల్లి రాము, ఉపసర్పంచ్ శేఖర్, దేవరాజు, పోతుకంటి లింగం, భూమలింగం, ఇద్దగిరి రవి, దుర్గయ్య, నారాయణ, కనకయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆశీర్వాద యాత్ర కు తరలిరండికొండగట్టు వరకు పాదయాత్ర

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**తిమ్మాపూర్ మార్చ్ 13 ( ప్రజాజ్యోతి )** కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం నాటి సమావేశం లో కోరారు. ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు అప్పజేప్పే క్రమంలో ఈ పాదయాత్ర ను తలపెట్టినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పై మొదటిసారి కాషాయపు జెండా ఎగిరేలా సహకరించిన అంజన్న భక్తులకు, హిందుత్వ వాదులకు సేవచేసే భాగ్యం కల్పించిన ఆ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. పాదయాత్ర లో పాల్గొనేవారంతా శనివారం ఉదయం 6:30 గం. లకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకొని, అల్పాహారం ముగించుకొని బండి సంజయ్ తో పాదయాత్ర లో పాల్గొనాలని సూచించారు. హనుమాన్ భక్తులు, హిందుత్వ వాదులు,ధర్మాన్ని నమ్ముకున్నవారు, బీజేపీ కార్యకర్తలు తదితర వర్గాల ప్రజలంతా తప్పకుండా హాజరై ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.5 లక్షల మంజూరు

**-- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి స్పందన**

**ముస్తాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని ముస్తాబాద్ పట్టణానికి చెందిన గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ (తండ్రి: దేవయ్య) అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందింది.

ఈ విషయం సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి కి తెలియజేయగానే వారు వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో మాట్లాడారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చించి శ్రీనివాస్ గౌడ్కు ప్రత్యేక చికిత్స అందించాలంటూ సూచించారు.

అలాగే ప్రభుత్వ తరఫున వైద్య ఖర్చుల కోసం రూ.5 లక్షల రూపాయల (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. శుక్రవారం రోజున గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఇంత త్వరగా స్పందించి సహాయం అందించడంపై బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి కి, అలాగే ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Rs.5,00,000/-(Rupees Five Lakh Only)

With best wishes,

Yours sincerely,

Copy to:

## శోకసంద్రంలో గ్రామం బీజేపీ కార్యకర్త రాగం ప్రశాంత్‌కు ఘన నివాళి

**ముస్తాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి ):** మస్కట్‌లో మృతి చెందిన బీజేపీ కార్యకర్త రాగం ప్రశాంత్ మృతదేహం సేవాలాల్ తండా స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి బీజేపీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, అలాగే కోలా కృష్ణా, కసోడి రమేష్, చిర్రమ్ మహేష్, దొరగండ్ల చంద్రశేఖర్, కట్ల అజయ్ తదితరులు పాల్గొని రాగం ప్రశాంత్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాగం ప్రశాంత్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన మంచి కార్యకర్త అని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## మన్నెంపల్లి లో కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలు



**తిమ్మాపూర్ మార్చి 13 ( ప్రజా జ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు రచయిత్రి కుమ్మరి మొల్లమాంబ గారి 586వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరయ్యారు ఈ గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ కుమ్మరి మొల్లమాంబ గారు సాహిత్యములో చేసినటువంటి సేవలను కొనియాడారు మొల్లమాంబ గారు 16వ శతాబ్దానికి చెందిన వారిని మరియు వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగులో 871 పద్యాలతో కేవలం ఐదు రోజులలో రచించారని తెలియజేశారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు ఈ జయంతి,ఉత్సవాలను పురస్కరించుకొని రంగస్థలం నాటక కళా రంగంలో తెలుగు వెలుగు మహానంది పొందినటువంటి నాంపల్లి శంకరయ్య సంఘ సభ్యులు సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్, శాలివాహన సంఘం అధ్యక్షులు దరిపెల్లి కొమురయ్య, ఉపాధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, క్యాషియర్ దరిపెల్లి రమేష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి మోసాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్.

**ఫోన్‌పే, పేటీఎం ద్వారా రూ.18 లక్షలకు పైగా మోసం..**

**దోచుకున్న డబ్బులతో ఎతీఅఎవ్99 బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడులు.**

**వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్.**



**వేములవాడ,మార్చి,13:ప్రజాజ్యోతి.**
గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ (27), స్వగ్రామంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజారిగా పని చేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోవడంతో, మళ్లీ బెట్టింగ్ ఆడేందుకు సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.
అందులో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చెన్నమాధవుని రామరాజు (రిటైర్డ్ వీజుూ) ప్రతిరోజు వాకింగ్ కోసం ఓద్యారం గ్రామానికి వచ్చేవాడు.ఈ పరిచయాన్ని ఉపయోగించుకున్న సాయితరుణ్, రామరాజుతో స్నేహం పెంచుకుని అతని దగ్గర డబ్బులు కాజేయాలనుకొని, ఒకరోజు రామరాజు ఇంటికి వెళ్లి,అతని మొబైల్‌లో గ్రాప్త్రశీఅవూవ, గ్ఖువ్ఎ అప్లికేషన్లు సరిగా పనిచేయడం లేదని చెప్పి కొత్త పిన్ నంబర్లు సెట్ చేస్తానని నమ్మబలికాడు.తనకు గుర్తుండేలా పిన్ నంబర్లు మార్చడు.ఆతరువాత రామరాజు తిరుపతికి దర్శనానికి వెళ్లాలని చెప్పడంతో, దర్శన టికెట్లు మరియు ట్రైన్ టికెట్లు బుక్ చేస్తానని నమ్మించి అతని మొబైల్ తీసుకున్నాడు. అలా రామరాజుకు తెలియకుండా అతని గ్రాప్త్రశీఅవూవ, గ్ఖువ్ఎ ద్వారా విడతల వారీగా మొత్తం రూ.18,46,885/-నుఇల్లంతకుంట మండలం నరసక్కపేట గ్రామానికి చెందిన ధామేర హరీష్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశాడు.
తర్వాత ఆ డబ్బులను హరీష్ ద్వారా ఎతీఅఎవ్99 అనే బెట్టింగ్ యాప్‌లో సాయితరుణ్ ఐడీలకు ట్రాన్స్ఫర్ చేయించి బెట్టింగ్ ఆడాడు.ఇందుకు ప్రతిగా హరీష్‌కు కమిషన్ రూపంలో దాదాపు రూ.1 లక్ష ఇచ్చాడు. అయితే ఆ మొత్తం డబ్బు కూడా బెట్టింగ్‌లో పోయింది.రామరాజు టికెట్ల గురించి అడిగినప్పుడల్లా సాయితరుణ్ వివిధ కారణాలు చెబుతూ తప్పించుకుంటూ వచ్చాడు. చివరకు మోసపోయానని గ్రహించిన రామరాజు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై బోయినపల్లి ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేశారు. తదుపరి వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ గారు కేసు దర్యాప్తు చేపట్టారు, ఈ క్రమంలో నిందితుడు కొంతకాలం ఉత్తరప్రదేశ్‌లోని దేవాలయ
అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఫోన్‌పే, పేటీఎం వంటి డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**తిమ్మాపూర్ మార్చి 13( ప్రజాజ్యోతి )**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామం మసీదులో శుక్రవారం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి , మాజీ ఆత్మ కమిటీ చెర్మెన్ పాశం అశోక్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు అడిచెర్ల సత్యనారాయణ, జక్కని రవీందర్ గారు, ఎడ్ల అంజిరెడ్డి ,మశెట్టి శివకృష్ణ , గూడ తిరుపతి , బొబ్బిలి అఖిల్ మైనారిటీ సోదరులు అక్బర్, జావిద్, నజీర్, నౌమాన్, జానీ , నవిద్, మరియ ఇతర మైనారిటీ సోదరులు పాల్గొని కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

## పెద్దమ్మ బోనాల జాతర మహోత్సవం..

**కొనరావుపేట,మార్చి. 13(ప్రజాజ్యోతి) :**
అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవం. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళ మధ్య అమ్మవారి బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంకాయల గౌతమి - ప్రశాంత్, మాట్లాడుతూ గ్రామ దేవత అనుగ్రహంతో గ్రామం సుభిక్షంగా ఉంటూ,మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు పాడి పంటలతో చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజి రెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వంకాయల శేఖర్,ఉపాధ్యక్షులు జిట్టవేణి



ప్రశాంత్,దండు రవి,సతీష్,భూమయ్య, నెవురి నరేష్,నాంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ రామగుండంలో పాములపెట్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు



**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 13**
రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎమ్మెల్యే ఆదేశాలతో రామగుండం కార్పొరేషన్ మేయర్ సూచనలతో 28వ డివిజన్లో విలేజి రామగుండం పాములపేట్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ లో భాగంగా వర్డ్ ఆఫీసర్ సిలుముల ఐలయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా . కార్పొరేటర్ దారంగుల కుమార్ . మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి గారు హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలను లేకుండా చూడాలని ప్రజల ఉద్దేశించి మాట్లాడినారు ఆరోగ్యము ముఖ్యం కాబట్టి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని దోమల బారి నుండి కాపాడుకోవాలని సూచించినారు కార్పొరేటర్ ధారంగుల కుమార్ . మాట్లాడుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు వారికున్న సమస్యలను ఫిర్యాదులను స్వీకరించినారు అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించినారు మరికొన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు అంతేగాక ప్రజలను అధికారులను ప్రతిజ్ఞ చేపించినారు ఇండ్లలో తయారయ్యే రోజువారి చెత్తను ట్రాలీ బండ్లోని వెయ్యాలని సూచించినారు దీనివల్ల .రోడ్లపై కాలి స్థలాల్లో చెత్త ఉండదని పరిసరాలు శుభ్రంగా ఉంటాయని మనం ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఇంటింటికి సెత్తా సేకరించడానికి ట్రాలీ బండి రావాలని అధికారులకు ఆదేశించినారు వీధిలైట్లు. త్రాగునీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ సానిటరీ సూపర్వైజర్ ఆడప సోమేశ్ రావు. అసిస్టెంట్ వార్డ్ ఆఫీసర్ చీదురు వసంతరావు. సామాజిక కార్యకర్త గూడూరు లవన్ కుమార్. శ్వేత సి ఓ శ్వేత ఆర్ పి లు రాజ్యలక్ష్మి .రమ దేవి .రేవతి ఆశ వర్కర్ రాజేశ్వరి. మున్సిపాలిటీ కార్పొరేషన్ అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఢీకొన్న బైకు లారీ ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు,



**శంకరపట్నం:మార్చి13 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెట్పల్లి గ్రామానికి చెందిన అంతడుపుల నరేష్ వంగల సంపత్ రెడ్డి అనే వ్యక్తులు ద్విచక్ర వాహన పై ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు అయినట్టు తెలిపారు వారిని 108 లో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో తరలించినట్లు తెలిపారు ఇద్దరు పరిస్థితి విషముగా ఉన్నట్లు సమాచారం తెలిపారు

## టీజేఏ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా రావుల సత్యనారాయణ

**కరీంనగర్ టౌన్, మార్చి 13 (ప్రజాజ్యోతి )**



తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా రావుల సత్యనారాయణ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఆర్ గౌరీ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఉమ్మడి జిల్లాలో యూనియన్ కార్యకలాపాలకు నాయకత్వం వహించనున్నట్లు ఆయన జారీ చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమంలో చాలా సంవత్సరాలుగా రావుల సత్యనారాయణ చురుకుగా పాల్గొంటున్నారు. తన నియామకం పట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా నియమించడం పట్ల అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఉప్పల లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ గౌరీలకు, రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ



**కొనరావుపేట,మార్చి.13(ప్రజజ్యోతి)** మహిళలు అదనపు ఆదాయం జీవనోపాధి కోసం మహిళా సమాఖ్య ద్వారా పెరటి కోళ్లను పంపిణీ చేసినట్టు డిఆర్డిఏ పిడి ఎం గీతా ,అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వశక్తి మహిళలకు పెరటి కోళ్లను పెంచుకొని జీవన ఉపాధి పొందే విధంగా ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని దీంతో అదనపు ఆదాయం పొందవచ్చని మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరాం ,ఏపీఎం రాజేష్ ,ఐకెపి సిసిలు విఓలు స్వశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు నిర్వహించిన జాగృతి కార్యకర్తలు

**తంగళ్ళపల్లి మార్చి 13(ప్రజా జ్యోతి)** తంగళ్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని జాగృతి కార్యకర్తలు శుక్రవారం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి కార్యకర్తలు కవిత సేవలను గుర్తుచేసుకుంటూ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకురాలు చెరుకుపల్లి శైలజ,కలికోట దేవేంద్రతో పాటు పలువురు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం

**శంకరపట్నం:మార్చి13(ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో వంకాయ గూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందాడు విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా రూ, ఐదు లక్షల రూపాయలు ఏ డీ కే



శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు, ఈ కార్యక్రమంలో తాడికల్ ఏఈ సంపత్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య రాజిరెడ్డి హెల్పర్ సంపత్ పాల్గొన్నారు

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

**కోరుట్ల, మార్చి 13 ప్రజాజ్యోతి**

రాబోయే గోదావరి పుష్కరాలు 2027 ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాల్లో సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు డ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఆయన లేఖ రాశారు.నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్ల వద్ద పుష్కరాల సమయంలో కోట్లాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండే అవకాశమున్నందున అక్కడ ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ, పోలీసు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు మరియు పార్కింగ్ సదుపాయాలు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీ లేఖలో పేర్కొన్నారు.పుష్కరాల సమయంలో కోట్లాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఆటో డ్రైవర్లు భక్తులపట్ల మర్యాదగా ప్రవర్తించాలి :: ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్

**వేములవాడ,మార్చి,13:ప్రజాజ్యోతి.**
వేములవాడ రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకమైన ప్రవర్తనతో ఉండాలని వేములవాడ పట్టణ ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్ సూచించారు. శుక్రవారం నాడు తిప్పపూర్ బస్టాండ్ వద్ద గల ఆటో డ్రైవర్స్ యూనియన్ పాయింట్ వద్ద, నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లందరూ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, మోటారు వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు ఫిట్నెస్ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్ అప్రమత్తంగా ఉంటూ, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. అనంతరం భక్తుల యెడల క్రమశిక్షణతో, గౌరవంగా వ్యవహరిస్తామని సుమారు 200 మంది ఆటో డ్రైవర్ల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

### మోడీ లైవ్ ప్రోగ్రాంలో పాల్గొన్న రైతులు,బిజెపి నాయకులు

**ధర్మారం,మార్చి13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించి శుక్రవారం సాయంత్రం4:30 గంటలకు ధర్మారం మండల కేంద్రంలోని రైతు భవనం వద్ద వ్యవసాయ మార్కెట్ వెనుక మోడీ లైవ్ కార్యక్రమంలో రైతులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి నరేంద్ర మోడీ మాట్లాడుతూ... కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో 22వ విడత నిధులు అస్సాం రాష్ట్రంలో విడుదల చేశారు. సంవత్సరానికి 6000 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, దేవి రాజలింగు,మండల బిజెపి ఉపాధ్యక్షులు, కర్రే లక్ష్మణ్,దేవి కొమరేష్, సీనియర్ నాయకులు గూండా సత్యనారాయణ రెడ్డి,ఆకుల లచ్చన్న,యువ మోర్చా మాజీ మండల అధ్యక్షులు,కొలిపాక మణికంఠ,రైతు నాయకులు సురకంటి తిరుపతిరెడ్డి అలియాస్ లడ్డు,మల్లేష్ నేత, వెంకటేష్ పాల్గొన్నారు.



## నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం



**తంగళ్ళపల్లి మార్చి 13 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలంలోని చిన లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అనసూర్య,చంద్రయ్య లు ఈరోజు గృహప్రవేశం నిర్వహించగా ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది,అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కెకె మహేందర్ రెడ్డి పంపించిన చిరు కానుక ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. లబ్ధిదారులు ప్రజా పాలన ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెల నర్సింగం గౌడ్,నాయకులు బైరినేని రాము,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగేల రాజు,మిరాల శ్రీనివాస్,నారా గౌడ్,రవీంద్రారెడ్డి మరియు నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## జమ్మికుంట కౌన్సిలర్ శిరీష రవి దంపతులకు స్నేహితుల ఘన సన్మానం

**జమ్మికుంట, మార్చి 13 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని ఆబాది జమ్మికుంట 14వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైనా మైన శిరీష--రవి దంపతులను వారి పదవ తరగతి స్నేహితులు ఘనంగా సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ... శిరీష--రవి దంపతులు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, టి. సతీష్, బోళ్ల సాయి, చ. సతీష్, రాజకుమార్, శ్రీనివాస్, ప్రశాంత్, రాజేందర్, కుమార్, సుధాకర్, రాజు పాల్గొన్నారు.



## పోక్సు కేసులో మూడు నెలల జైలు శిక్ష, జరిమానా



**ఎల్లారెడ్డిపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో మైనర్ బాలికపై బలవంతపు వేధింపుల కేసులో నిందితునికి మూడు నెలలకు జైలుశిక్ష తో పాటు వేయి రూపాయల జరిమానా విధిస్తూ పోక్స్ కో కోర్ట్ జడ్జి రాధిక జశ్వాలు శుక్రవారం రోజు తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మైనర్ బాలిక 20 20 సంవత్సరంలో నిందితుడు సర్దార్ సింగ్ బంజెపెల్లి మాచారెడ్డి మండలం కామారెడ్డి జిల్లా చెందిన అతను మైనర్ బాలిక వెంటపడుతూ మాట్లాడమని బలవంతం వేధింపులు గురి చేయగా అట్టి విషయం మైనర్ బాలిక ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేయగా చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఎస్సై కానిస్టేబుల్ శ్రీనివాస్ పి పి పెంటా శ్రీనివాస్ ద్వారా పరిశీలించిన రాష్ట్ర జడ్జి రాధిక జైస్వాల్ సర్దార్ సింగ్ కి మూడు నెలల జైలు శిక్ష తో పాటు వేయి రూపాయల జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట పోలీసులు తెలిపారు.

## కౌన్సిలర్అన్నారం.శ్రీనివాస్‌కు ఆత్మీయ సత్కారం



**వేములవాడ ,మార్చి,13:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్‌కు వార్డు ప్రజలు గురువారం రాత్రి ఆత్మీయ సత్కార కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు శ్రీనివాస్ దంపతులకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ నీటిని విడుదల చేయాలని మోహినికుంట రైతుల వినతి



**ముస్తాబాద్, మార్చ్ 13 ( ప్రజా జ్యోతి ):** మోహినికుంట గ్రామానికి సంబంధించిన ముఖ్య సమస్యలపై ఈరోజు సిద్ధిపేటలోని ఎస్ సి విభాగం ఈ ఈ ని కలిసి మోహినికుంట గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు , మోహినికుంట సర్పంచ్ బిల్లం మురళి రైతులతో కలిసి సాగు నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

మోహినికుంట గ్రామానికి కందుల చెరువు మరియు రాజక్కపేట కొత్త చెరువు మార్గంగా మల్లన్నసాగర్ నీటిని విడుదల చేసి మోహినికుంట వరకు ప్రవాహం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చెల్లాపూర్ కందుల చెరువు నుండి రాజక్కపేట కొత్త చెరువు వరకు నీటిని విడుదల చేస్తే మోహినికుంట--ముస్తాబాద్ పరివాహక ప్రాంతాల్లోని రైతులకు సాగు నీరు అందడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని రైతులు తెలిపారు.

ఈ సమస్యపై స్పందించిన ఎస్ సి ఈ ఈ సమస్యను పరిశీలించి రెండు రోజుల్లో నీటి విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు , మోహినికుంట సర్పంచ్ బిల్లం మురళి , అలాగే గ్రామ రైతులు కల్వకుంట్ల శ్రీనివాసరావు, పల్లటి మల్లేష్, వేణుగోపాల్ రావు, దుబ్బాక బాబు, రాజం రాజేశం యాదవ్, శ్రీనివాస్, అశోక్, కరట్ల రమేష్ రెడ్డి, పల్లాటి రాజు, శేఖర్, సుక్రొద్దీన్, గువ్వల రవి, మల్లేశం, బండారి బాలయ్య, రాజు, శీలం నర్సింలు, మోతే కిషన్, దేవయ్య, నాగరాజు, సురేష్, పుట్ట శ్రీకాంత్, మల్లయ్య, జంపెల్లి బాలయ్య, మినుప భూమయ్య, అంజి, జెగ్గ రాజయ్య, బొల్లవేణి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన 'సరస్వతి' విద్యార్థి

**రామడుగు, మార్చి 13(ప్రజా జ్యోతి)** జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలకు రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో అన్విత తృతీయస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన సూచించారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అన్వితను విశ్వం ఎడ్యుటెక్ జోనల్ హెడ్ వినాయక్, ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.



## పెంబట్ల-కొనాపూర్ బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

### గ్రామస్తుల ఆందోళన.. హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**బీర్ పూర్, మార్చి 13ష(ప్రజా జ్యోతి):** సారంగాపూర్ మండలంలోని పెంబట్ల – కొనాపూర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై శుక్రవారం గ్రామస్తులు, ప్రయాణికులు బ్రిడ్జి వద్ద నిరసన చేపట్టారు. అసంపూర్తిగా ఉన్న అప్రోచ్ రోడ్డు పనుల వల్ల రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

అదే సమయంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అటుగా వెళు_న్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గ్రామస్తుల ఆందోళనను గమనించి అక్కడ ఆగారు. నిరసనకారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వెంటనే స్పందిస్తూ.. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్[illegible]మరియు కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు.



ఎమ్మెల్యే ఆదేశాలు: పెంబట్ల – కొనాపూర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

రాయికల్ మండలంలోని రామాజీపేట, మహితాపూర్ బ్రిడ్జిల వద్ద కూడా ఇలాంటి సమస్యలే ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, పనులు త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మారంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**కొనరావుపేట, మార్చి. 13(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మహిళా సంఘ సభ్యుల సౌకర్యార్థం నిర్మించనున్న మహిళ సంఘ భవనానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయలతో మహిళా సంఘ భవనానికి సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సంఘ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామంలోని మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి సంఘ కార్యక్రమాలు చేపట్టడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాషా, ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న, ఉప సర్పంచ్ వెలిచల శ్రీనివాస్, వార్డు సభ్యులు గంగుల ప్రశాంత్, నాయకులు శ్రీనివాస్ ,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## వైద్య. శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ల బృందం.

**కాల్వ శ్రీరాంపూర్. మార్చి 13.(ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. గల ప్రభుత్వ ఆసుపత్రిలో. ప్రజాపాలన. ప్రగతి ప్రణాళికలో. భాగంగా ఏర్పాటుచేసిన. వైద్య శిబిరాన్ని... డాక్టర్ల బృందం. శుక్రవారం రోజున. ప్రారంభించారు. వివిధ రకాల రోగులకు స్పెషలిస్టులు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో. డాక్టర్ల బృందం. డాక్టర్ శ్రీనివాస్. మహేందర్. శ్రీ చందన .సత్యనారాయణ. నిహారిక. శివాని హేమంత్. వివేక్. విజయ్ కుమార్. సందీప్. మొట్లపల్లి గ్రామ సర్పంచ్. తు ల మనోహర్రావు. వివిధ గ్రామాల. సర్పంచులు. వైద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.




## చర్లపల్లి లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**ఎండపల్లి,మార్చి 13, (ప్రజా జ్యోతి)** ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి ఆధ్వర్యంలో, పశు వైద్యాధికారినీ డాక్టర్ సుప్రియ సమక్షంలో పశువులకు శుక్రవారం గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారినీ డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ,పశువుల ఆరోగ్యం కోసం ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు,చికిత్స గురించి కూడా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలుగం తిరుపతి పశు వైద్య సిబ్బంది,పాలక వర్గం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ



**కథలాపూర్, మార్చి 13(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం నిర్వహించిన ఈ శిక్షణలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజాపాలన, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై అధికారలు సభ్యులకు అవగాహన కల్పించారు. వార్డు సభ్యులు గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చురుకుగా పనిచేయాలని అధికారులు సూచించారు. గ్రామాభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. శిక్షణ అనంతరం సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైడే--ఫ్రైడే అవగాహన కార్యక్రమం ప్రారంభం

**నీటి నిల్వలను తొలగించి దోమల వ్యాప్తి నివారణపై అవగాహన**

**భీమారం,మార్చి13:(ప్రజా జ్యోతి )**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నిర్వహించిన డ్రైడే--ఫ్రైడే అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ప్రారంభించారు. గ్రామంలో నిరుపయోగంగా నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని చెప్పారు.ప్రతి కుటుంబం తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే గ్రామం మొత్తం స్వచ్ఛంగా మారుతుందని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న నీటి నిల్వలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ శైలజ, ఆశ వర్కర్ జమున, కారోబార్ గంగానర్సయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ పంపిణీ



**మేడిపల్లి,మార్చి13(ప్రజా జ్యోతి )**
విద్యార్థులు తమపై నమ్మకం ఉంచుకుంటే ఏ పరీక్ష అయినా సులభంగా ఎదుర్కొనగలరని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ సామగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపటి నుండి ప్రారంభమయ్యే పరీక్షలను ధైర్యంగా, క్రమశిక్షణతో రాయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ అందజేస్తూ వస్తున్న చేపూరి నాగరాజును ఈ సందర్భంగా పలువురు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ప్యాక్ డైరెక్టర్ గడం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు రాజారెడ్డి, యువ నాయకులు మధుకర్, చందు, నవీన్, రాజేందర్, హన్మాండ్లు, ఆశోక్, శ్యామ్, మల్లేష్, శ్రీనివాస్, భూమేష్, రామస్వామి, సురేష్, నరేష్, ప్రిన్స్, పాల్, మేడమ్స్ నాగసుధరణి, ఎస్.ఓ. నిషత్, షాహిదా, గంగాజల, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక,పరిశుభ్రత పనులు



**ఎండపల్లి, మార్చి 13 ప్రజా జ్యోతి**
మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి గ్రామ పంచాయతీలో పరిసరాలను శుభ్రంగా ఉంచడంతోపాటు పారిశుధ్య సమస్యలే పరిష్కారంగా గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలుగం తిరుపతి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ల్యాబ్ టెక్నీషియన్లు రోగాల నిర్ధారణలో కీలక పాత్ర పోషిస్తారు

**రాయికల్, మార్చి 13 (ప్రజా జ్యోతి)**
రోగాల నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్లు కీలకపాత్ర పోషిస్తారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,అంది రంజిత్,మోసారపు శ్రీధర్, మామిడాల ప్రణయ్,రియాన్ లను ఘనంగా సన్మానించారు.ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య వ్యవస్థలో కనిపించని యోధులని వారి కృషి వల్లే రోగ నిర్ధారణ వేగంగా జరిగి అనేక ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బెక్కం తిరుపతి,డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య,డీసీ మ్యాకల రమేష్,చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, వాసం ప్రసాద్ ,ఆడెపు రాంప్రసాద్, సుధావేణి మురళి, తదితరులు పాల్గొన్నారు.



## ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం



**రాయికల్, మార్చి 13 (ప్రజా జ్యోతి)**
రాయికల్ పట్టణంలోని ప్రపంచ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న సంతోష్ గౌడ్ ను సామాజిక సేవకులు బత్తిని నాగరాజు చేతుల మీదుగా ఘనంగా శాలువ తో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం అని రోగా నిర్ధారణ లో ల్యాబ్ టెక్నీషియన్ ల కీలకంగా మారాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బొద్దులశివ కుమార్, సంజీవ్ రాచకొండ వెంకటేష్, బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండలంలో ఎస్సెస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**మేడిపల్లి,మార్చి13 (ప్రజా జ్యోతి )**



మేడిపల్లి మండల కేంద్ర పరిధిలోని రెండు పరీక్షా కేంద్రాలలో మార్చి 14, 2026 నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి ఆకుల లక్ష్మీనర్సయ్య తెలిపారు. పరీక్షలు సజావుగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు మరియు తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు మరియు ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మాల్ ప్రాక్టీసులను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## తాటిపెల్లి లో'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక': డ్రై డే-ఫ్రైడే నిర్వహణ

**జగిత్యాల రూరల్, మార్చి 13: ప్రజాజ్యోతి**



జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో శుక్రవారం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా డ్రై డే-ఫ్రైడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బోలిశెట్టి గంగారెడ్డి , రూరల్ ఎంపీవో రవిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో పేరుకుపోయిన చెత్తను, నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే కాలంలో దోమల వల్ల కలిగే వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. పల్లె దవాఖాన డాక్టర్ అనూష ఆధ్వర్యంలో గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను శ్రీపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమే హుమేరా, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం శ్రీశైల, అంగన్‌వాడీ టీచర్లు శిరీష, పద్మ, భాగ్య, వీఓఏ హారిక, సురేష్, ఆశా కార్యకర్తలు హేమలత, లత, జల, కారోబార్ కిరణ్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీర్ పూర్‌లో మృతురాలి కుటుంబానికి 2 లక్షల బీమా చెక్కు అందజేత

**బీర్ పూర్, మార్చి 13(ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన కోడిమ్యాల జగదాంబ (47) అనే మహిళ గత కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఆమెకు బీర్‌పూర్ టీ.జీ.బి బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద బీమా సౌకర్యం ఉంది.
దీనిపై సారంగాపూర్ సీ.ఎఫ్.ఎల్ కౌన్సిలర్లు, బీర్ పూర్ బ్యాంక్ మేనేజర్ విక్రమ్ ప్రత్యేక చొరవ తీసుకుని బీమా ప్రక్రియను పూర్తి చేశారు. ఈ క్రమంలో రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) విలువైన బీమా చెక్కును జగదాంబ కుమారుడు, నామినీ అయిన సుభాష్‌కు బ్యాంకు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అందజేశారు.



ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ విక్రమ్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు ఆపద కాలంలో ప్రభుత్వ బీమా పథకాలు కొండంత అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రజలందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సీ.ఎఫ్.ఎల్ కౌన్సిలర్స్ విజయ్ కుమార్, వనజ, సౌజన్యతో పాటు గ్రామ ఉపసర్పంచ్, సీ.ఎ లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన కారు నెలరోజుల పసికందు మృతి

**మెట్‌పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):**
మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నెలరోజుల పసికందు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, షేక్ సుమీర్ తన కుటుంబ సభ్యులు రక్కిం సుల్తానా, షాహిన్ బేగం, సమ్రిన్ బేగం మరియు తన నెలరోజుల కూతురు ఇనాయతో కలిసి గురువారం రాత్రి కోరుట్లకు షాపింగ్ కోసం ఆటో (నంబర్: టీజీ 21 టీ 0532)లో వెళ్తున్నారు. రాత్రి సుమారు 8:20 గంటల సమయంలో ఆరెపేటలోని ఐసీఐసీఐ బ్యాంకు ఎదుటకు చేరుకున్న సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన నిస్సాన్ కారు (నంబర్: ఏపి 09 సీ ఎల్ 8044) ఆటో వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పసికందు ఇనాయ తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు కాగా, షాహిన్ బేగంకు ఎడమ చేయి వద్ద మరియు రక్కిం సుల్తానాకు తలపై గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో పసికందు ఇనాయ మృతి చెందింది. ఈ ఘటనపై కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

## గడ్డి మందు తాగి యువకుడు మృతి

**మెట్‌పల్లి, మార్చి 13(ప్రజా జ్యోతి):**
మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ యువకుడు గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, మెట్‌పల్లి పట్టణానికి చెందిన భాస అక్షయ్ (24), తండ్రి నారాయణ, పద్మశాలి కులానికి చెందినవాడు. తల్లిదండ్రులు ఇటీవల మరణించడంతో కొంతకాలంగా ఒంటరితనాన్ని తట్టుకోలేక మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెందాడు.
ఈ క్రమంలో మార్చి 10న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మార్చి 12న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడి పెద్దనాన్న కుమారుడు భాస మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మెట్‌పల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

## జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఉపాధ్యాయురాలు భోగ రజిత ఎంపిక

**భీమారం:మార్చి 13(ప్రజా జ్యోతి )**
జగిత్యాల జిల్లా భీమారం మండలం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరావుపేటలో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భోగ రజిత జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఎంపికయ్యారు. విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల పాఠశాల వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పల్లి స్వప్నతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భోగ రజితను అభినందించారు.



## డ్రై డే సందర్భంగా దోమల నివారణ చర్యలు

**మెట్‌పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి 17వ వార్డులో పర్యటించి సిమెంట్ కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలను బోర్లా పెట్టించారు.



సిమెంట్ కుండీలలో నీరు నిల్వ ఉండడం వల్ల లార్వా పెరిగి దోమలు తయారవుతాయని ఆయన తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి వద్ద ఉన్న సిమెంట్ కుండీలు, వాడని టైర్లు, కూలర్లు, పూల కుండీలలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుండీలలోని నీటిని ఎప్పటికప్పుడు మార్చుతూ ఉండాలని, లేకపోతే దోమలు పెరిగి అనారోగ్యాలకు దారితీస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు గుడికందుల అజయ్, పందిరి రమేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్, అశోక్, నరేష్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వైట్ బోర్డులు వితరణ

**రాయికల్, మార్చి 13 (ప్రజా జ్యోతి)**
రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ తన సొంత డబ్బులతో వైట్ బోర్డులు కొనుగోలు చేసి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాసు రాజేష్ వార్డు సభ్యులు బోదాసు లక్ష్మి వెంకటి సూర మాధురి మురళి పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి రాజరెడ్డి, పల్లపు వెంకటి, బోదాసు వెంకవ్వ రాజయ్య బోదాసు లక్ష్మీనారాయణ పాఠశాల చైర్మన్ దేవల నర్సవ్వ ప్రధానోపాధ్యాయులు బేతి మోహన్ ఉపాధ్యాయులు మౌనిక, నవ్య, పంచాయతీ కార్యదర్శి దివ్యజ్యోతి కారోబార్ జలంధర్ అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశా వర్కర్ సుమలత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యం.. కేసు నమోదు



**కొడిమ్యాల, మార్చి 13,(ప్రజాజ్యోతి):**
యువతి అదృశ్యమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం..నాచుపల్లి గ్రామానికి చెందిన కనికరపు పావని అనే యువతి ఈ నెల 12న రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని,దీంతో చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని పావని తండ్రి కనికరపు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఊర చెరువుల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు

**-- ఫ్రైడే డ్రై డే పై అవగాహన**

**బుగ్గారం, మార్చి 13 (ప్రజాజ్యోతి)**
: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా బుగ్గారం మండలంలోని గోపులాపూర్, సిరికొండ గ్రామాల్లో శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.



గోపులాపూర్ గ్రామంలోని ఊర చెరువు ఘాట్ వద్ద గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలోని ఇండ్లకు వెళ్లి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుగ్గారం మండల ఎంపీడీవో వాసవి గ్రామ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
అలాగే సిరికొండ గ్రామంలోని ఊర చెరువు వద్ద కూడా శుభ్రత కార్యక్రమం చేపట్టి గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంచిత ధర్మరాజు మాట్లాడుతూ గ్రామంలో దోమలు పెరగకుండా ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమాల్లో గోపులాపూర్ గ్రామ సర్పంచ్ లు బీర్పూర్ తిరుపతి, పంచిత ధర్మరాజు, ఉప సర్పంచ్ లు గైని సురేందర్ కుమార్,గజ్జెల విజయ్ పంచాయతీ కార్యదర్శిలు, కరోబార్ లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది , జమున, అంగన్వాడీ టీచర్లు సంద్రుగు శారద, శిరీష, దాసరి రాజేశ్వరి, గ్రామ నాయకులు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి - ఎంఈఓ వెంకటేశ్వర్లు

**బుగ్గారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.
ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ గా గాదె శ్రీనివాస్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ గా ధీటి రమేష్ విధులు నిర్వర్తించనున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి, పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు.
పరీక్షలు సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ సహకారంతో కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పరీక్షా కేంద్రం వద్ద అనవసర రద్దీ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సమయానికి హాజరై, ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎంఈఓ సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని కోరారు. పరీక్షల నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకరిస్తున్నట్లు తెలిపారు.

